USHA RAMA
COLLEGE OF ENGINEERING AND TECHNOLOGY

# SPORTS DAY KRIDA MAHOTSAV CELEBRATIONS 2023-24







USHA RAMA
COLLEGE OF ENGINEERING AND TECHNOLOGY
Annual






USHA RAMA


USHA RAMA
COLLEGE OF ENGINEERING AND TECHNOLOGY
16
Annual




AUTONOMOUS
Annual



# USHA RAMA KRIDA MAHOTSAV

## 2023-24

## THE DIFFERENT DISCIPLINES CONDUCTED IN TOURNAMENT ARE

BADMINTON
CAROMS
CHESS
TENNI KOIT
THROW BALL
VOLLEY BALL
CRICKET
KABADDI
BASKET BALL
ATHLETICS

AROUND 1100 HUNDRED PLAYERS HAD PARTICIPATED IN DIFFERENT ACTIVITIES

**AND OUT OF THEM 280 PLAYERS GOT PRIZES.**

**AND GAMES CONDUCTED FOR STAFF MEN AND WOMEN IN DIFFERENT DISCIPLINES ARE**

VOLLEY BALL
CRICKET
THROW BALL
TENNIKOIT
BADMINTON
CAROMS
CHESS
ATHLETICS

AROUND 75 STAFF MEMBERS TOOK PART IN DIFFERENT ACTIVITIES

**OUT OF THEM 45 MEMBERS GOT PRI**

# USHA RAMA KRIDA MAHOTSAV 2023-24

# GAMES & SPORTS OVERALL CHAMPIONS

## B-TECH

1. T.MANNA- 1ST CSE
2. D.PRAVEEN - 2ND CSE





## DIPLOMA

1. T.PADMA VARTHI (3RD CME)
2. S.RAKESH 2ND ECE





ఈనాడు
epaper.eenadu.net

...తరులు పాల్గొన్నారు. రావు తెలిపారు.

# సందడిగా క్రీడా మహోత్సవం



ఉంగుటూరు మండలం తేలప్రోలు ఉషా రామా ఇంజినీరింగ్ కళాశాలలో వార్షిక క్రీడా మహోత్సవం శనివారం సందడిగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన పవర్ లిఫ్టింగ్ ప్రపంచ క్రీడాకారిణి షేక్ సధియాఅల్ మాస్, ఛైర్మన్ సుంకర రాంబ్రహ్మంతో కలిసి క్రీడాజ్యోతిని వెలిగించారు. అనంతరం నిర్వహించిన కవాతులో సుమారు ఎనిమిది విభాగాలు పాల్గొనగా విజేతలకు డైరెక్టర్ డా.రాజశేఖర్, ప్రిన్సిపల్ ప్రసాద్, ఛైర్మన్ రాంబ్రహ్మం బహుమతులు అందజేశారు.

- గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే

(c) eenadu

Date : 24/03/2024 EditionName : ANDHRA PRADESH( AMARAVATI KRISHNA ) PageNo : 02

ABN ఆంధ్రజ్యోతి

# విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలి




క్రీడాకారులకు బహుమతులు అందజేస్తున్న షేక్ సదియా, రాజశేఖరరావు

**ఉంగుటూరు, మార్చి 23 :** విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రీడారంగంలో ఉత్తమ క్రీడా నైపుణ్యాలు ప్రదర్శిస్తూ రాష్ట్ర, జాతీయ, స్థాయిల్లో గుర్తింపు తెచ్చుకున్న యువతకు స్పోర్ట్స్ కోటాలో ప్రభుత్వ ఉద్యోగాలు పుష్కలంగా లభిస్తాయని షేక్ సదియా అల్‌మాస్ (వరల్డ్ ఛాంపియన్-పవర్ లిఫ్టింగ్) అన్నారు. మండలంలోని తేలప్రోలు ఉషారామా ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం వార్షిక క్రీడాదినోత్సవం ఘనంగా నిర్వహించారు. కళాశాల ఛైర్మన్ సుంకర రామబ్రహ్మం మాట్లాడుతూ, శారీరక ధృఢత్వానికి మానసిక వికాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయన్నారు. అనంతరం క్రీడల విజేతలకు ఛైర్మన్ ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు.

కళాశాల డైరెక్టర్ కె.రాజశేఖరరావు, ప్రిన్సిపాల్ జీవీకేఎస్‌వీ ప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్ సత్యనారాయణ పాల్గొన్నారు.



# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి:

### ప్రముఖ క్రీడాకారిణి షేక్ నదియా

### ఘనంగా ఉషారామ వార్షిక క్రీడా మహోత్సవం




**ఉంగుటూరు, ఉదయతార :** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని జాతీయ ఛాంపియన్ పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణి షేక్ సధియా ఆల్ మాస్ అన్నారు .ఉంగుటూరు మండలం, తేలప్రోలు గ్రామంలోని ఉషారామ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం వార్షిక క్రీడా మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిధిగా విచ్చేసిన ప్రపంచ ఛాంపియన్ పవర్ లిఫ్టింగ్ మహిళా క్రీడాకారిణి షేక్ నదియా ఆలీ మాస్ పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు రాష్ట్ర మరియు జాతీయస్థాయి క్రీడలలో ప్రతిభ కనపర్చటం వల్ల ప్రభుత్వ ఉద్యోగాలలో అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు .కళాశాల డైరెక్టర్ డాక్టర్ రాజశేఖర్ రావు మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో పాల్గొని మానసిక మరియు శారీరక ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి వి కె ఎస్ వి ప్రసాద్ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులను రాష్ట్ర ,జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం వివిధ క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు కళాశాల చైర్మన్ సుంకర రాంబ్రహ్మం బహుమతులు అందజేసి, అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ సత్యనారాయణ ,వివిధ విభాగాల అధిపతులు అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షి

# విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలి



**ఉంగుటూరు:** విద్యార్థులు విద్యతో పాటు క్రీడలకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని అంతర్జాతీయ పవర్‌లిఫ్టింగ్ చాంపియన్ షేక్ సాధియా అల్‌మాస్ అన్నారు. తేలప్రోలులోని ఉషారామ ఇంజినీరింగ్ కళాశాలలో వార్షిక క్రీడా మహోత్సవం శనివారం ఘనంగా ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ.. జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో క్రీడల్లో ప్రతిభ కనబరచిన వారికి ప్రభుత్వ ఉద్యోగాల్లో అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. కళాశాల డైరెక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ.. క్రీడలు శారీరకంగా ఆరోగ్యాన్ని, మానసిక ఉల్లాసాన్ని కలగజేస్తాయని చెప్పారు. తమ కళాశాలలో విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలకు తగిన ప్రాధాన్యతనిస్తామని ప్రిన్సిపాల్ జీవీకేఎస్వీ ప్రసాద్ తెలిపారు. అనంతరం వివిధ క్రీడల్లో గెలుపొందిన వారికి ఛైర్మన్ సుంకర రాంబ్రహ్మం అందజేశారు.

24/03/2024 | Vijayawada(Penamaluru) | Page : 3
Source : https://epaper.sakshi.com/

\

ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం

# క్రీడలతో శారీరక, మానసికోల్లాసం

**ప్రజాశక్తి-ఉంగుటూరు** : విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలు చాలా ముఖ్యమని, తద్వారా మానసిక ఉల్లాసం, శారీరకదారుఢ్యం కలిగి ఉంటారని ప్రపంచ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షేక్ సదియా అనే మాస్ అన్నారు. శనివారం ఉషారామా కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల వారు నిర్వహించిన క్రీడా వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన సదియా అనేమాస్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుకు మాత్రమే పరిమితం అవుతున్నారని, చదువు ముఖ్యమే కానీ క్రీడలు చాలా ఉపయోగమని వాటి ద్వారా కనబరిచే ప్రతిభ వలన ప్రభుత్వ రంగాలలో ప్రత్యేక ఉద్యోగ కల్పన దొరుకుతుందని అన్నారు. దీనిని గమనించి క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని, మానసిక శారీరక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. కళాశాల డైరెక్టర్ రాజశేఖర్, మరియు ప్రిన్సిపల్ డాక్టర్ జి వి కే ఎస్ వి ప్రసాద్ లు మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులను రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దే దానికి కృషి చేస్తున్నామని అన్నారు. అనంతరం కళాశాల లో నిర్వహించిన వివిద క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కళాశాల చైర్మన్ సుంకర రామబ్రహ్మం సదియాతో కలిసి బహుమ తులను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న షేక్ సదియా, క్రీడాకారులు



బహుమతులు అందిస్తున్న దృశ్యం

Date: 2024-03-24, Edition:Krishna, Pg.No: 5
Source: https://epaper.prajasakti.com

ఆంధ్రప్రభ

# ఉషారామలో ఘనంగా క్రీడా వార్షికోత్సవం

ఉంగుటూరు,మార్చి 23 (ప్రభన్యూస్): కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలం తేలప్రోలు ఉషారామ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో శనివారం కళాశాల క్రీడా వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పవర్ లిఫ్టింగ్ ప్రపంచ చాంపియన్ సధియా అలేమాస్ పాల్గొన్నారు. ముఖ్య అతిథి సధియా అలేమాస్ క్రీడాజ్యోతిని వెలిగించి క్రీడా వార్షికోత్సవాన్ని వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ విద్యార్థుల కు చదువుతో పాటు క్రీడలు ముఖ్యమే అన్నారు. క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన క్రీడాకారులకు రాష్ట్ర,జాతీయ స్థాయి ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలకు



ప్రాధాన్యతనిచ్చి క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. కళాశాల చైర్మన్ సుంకర రామబ్రహ్మం మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యతో పాటుగా ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాలను అందిపుచ్చుకుని తమ లక్ష్యాలను అందుకోవాలన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ కె.రాజశేఖరరావు మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో పాల్గొనటం వల్ల మానసిక ఉల్లాసం, శారీరక ధృఢత్వం కలుగుతుందన్నారు. తద్వారా మనోవికాసం కలిగి విద్యలో,క్రీడల్లో మరింత రాణించవచ్చు అని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవికెఎస్వి ప్రసాద్ మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులను ఉత్తమ క్రీడాకారులగా తీర్చిదిద్దటంతో పాటు  వారు అనేక క్రీడల్లో రాష్ట్ర,జాతీయ స్థాయిలో పాల్గొని తమ ప్రతిభను కనబరుస్తున్నట్లు వివరించారు. అనంతరం పలు క్రీడల్లో విజేతలకు కళాశాల చైర్మన్ సుంకర రామబ్రహ్మం,ముఖ్య అతిథి సధియా అలేమాస్ చేతులు మీదుగా బహుమతులు అందజేసి అభినందించారు.  ఈకార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ సత్యనారాయణ, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.